

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
పోలవరం(రంపచోడవరం)జిల్లా

శనివారం,7 మార్చి 2026

8 పేజీలు


# ఇంజనీర్ నిహార్ 'మాయా' నిర్మాణం!



ఆర్.ఆర్.నగర్‌లో అక్రమ కట్టడం

## ప్లాన్‌లో గదులు.. బయట షాపులు
## డబ్బు ముందు నిబంధనలు బేజార్

- మంత్రి నారాయణ హెచ్చరికలు పట్టవా! - ఆ ఇంజనీర్‌లను బ్లాక్ లిస్టులో పెట్టాల్సిందే!
- అనుమతి పత్రం సంఖ్య 1060/0352.. పిల్లర్ల నుంచి అంతస్తుల దాకా అంతా అక్రమమే!
- సత్యనారాయణ 'క్రైమ్' ప్లాన్: అధికారులను సైతం బురిడీ కొట్టించిన వైనం!
- అనుమతి పత్రం సంఖ్య 1803/0288/B/KKD/MAI/2023...పొందిన ప్లాన్‌కు విరుద్ధంగా కట్టడాలు



**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :**

భవన నిర్మాణ నిబంధనలకు పాతర వేస్తూ, ప్లాన్ ఆమోదంలో చూపిన పిల్లర్ల అమరికను సైతం మార్చేసి, కాకినాడ నగరంలో సాగుతున్న ఈ 'మాయా' నిర్మాణానికి ఆ ఇంజనీరే సూత్రధారిగా మారారు. కేవలం జి ప్లస్ టు అంతస్తులకే అనుమతి ఉన్నప్పటికీ, యజమాని నుంచి లక్షలాది రూపాయలు ఫీజులుగా వసూలు చేసి, బరితెగించి మరో అదనపు అంతస్తును అక్రమంగా నిర్మిస్తున్నారు. ఈఅక్రమ కట్టడం వెనుక స్ట్రక్చరల్ ఇంజనీర్ గ్రంధి నీహార్ చలపతి రావు హస్తం స్పష్టంగా కనిపిస్తోంది. ప్రభుత్వానికి రావాల్సిన భారీఆదాయానికి గండి కొడుతూ, నిబంధనలను చుట్టంలా మార్చుకున్న సదరు ఇంజనీర్ తీరుపై ఇప్పుడు సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**ప్లాన్‌కు.. వాస్తవానికి పొంతనే లేదు!**

నిర్మాణఅనుమతి పత్రం BA No: 1060/0352/B/KKD/MAI/2024 ప్రకారం వంటగది, హాలు, పడక గదులు ఉండాల్సిన చోట..నిబంధనలను పూర్తిగా తుంగలో తొక్కి నిర్మాణాన్ని

- తరువాయి 2లో..




పులవర్తివారి వీధిలో అక్రమ కట్టడం

## గోదావరి పుష్కరాల కోసం
# రహదారుల అభివృద్ధి

- ఘాట్లకు రోడ్డు కనెక్టివిటీ, క్రౌడ్ మేనేజ్‌మెంట్‌పై అధికారులతో క్షేత్రస్థాయి పరిశీలన - కలెక్టర్ కీర్తి చేకూరి



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** గోదావరి పుష్కరాలకు వచ్చే భక్తులకు అనువుగా ఉండేలా రహదారులను అభివృద్ధి పరచాలని కలెక్టర్ కీర్తి చేకూరి పేర్కొన్నారు. శుక్రవారం 2027 పుష్కరాల నేపథ్యంలో క్రౌడ్ మేనేజ్‌మెంట్, రైల్వే స్టేషన్ల నుండి ఘాట్లకు రోడ్డు కనెక్టివిటీ, ట్రాఫిక్ మళ్లింపుపై జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్, మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనాతో కలిసి క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించారు.

ఈ సందర్భంగా పుష్కర్ ఘాట్, కోటిలింగాల ఘాట్ పరిసర ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించి రూట్లను పరిశీలించారు. గత పుష్కరాల సమయంలో ఏర్పడిన ఇబ్బందుల దృష్ట్యాఈసారి అటువంటి పరిస్థితులు తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు. ప్రధానంగా ఘాట్లకు రాజమండ్రి, గోదావరి రైల్వే స్టేషన్లను అనుసంధానించే రహదారులను అభివృద్ధి చేయాలని ఆదేశించారు. తద్వారా భక్తులు అధికంగా ఉండే రోజులలో కూడా ట్రాఫిక్ రద్దీ లేకుండా నియంత్రించేందుకు అవకాశం ఉంటుందన్నారు. అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ వంటి ఎమర్జెన్సీ వాహనాలు సైతం సులభంగా

- తరువాయి 2లో..

# పట్టణాల్లో పారిశుధ్య పడగ నీడలు..
# కలెక్టర్ షణ్మోహన్ సీరియస్!

- సామర్లకోట, పెద్దాపురంలో స్పెషల్ డ్రైవ్ తనిఖీ.. నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు







**ఉమ్మడిగోదావరి జిల్లాల సూర్య బ్యూరో :** జిల్లాలోని పట్టణ ప్రాంతాల్లో చేపట్టిన ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ పనులపై జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్‌తో కలిసి ఆయన కాకినాడ నుంచి గొల్లప్రోలు వరకు పలు ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. క్షేత్రస్థాయిలో పనుల పురోగతి ఆశించిన రీతిలో లేకపోవడంతో సంబంధిత సిబ్బందిపై అసహనం వ్యక్తం చేశారు.

**క్షేత్రస్థాయిలో కలెక్టర్ పర్యటన..**కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలోని ఇంద్రపాలెం, ప్రతాప్ నగర్ జంక్షన్ నుంచిసామర్లకోట,పెద్దాపురం,పిఠాపురం, గొల్లప్రోలు పట్టణాల వరకు ప్రధాన రహదారులకు ఇరువైపులా జరుగుతున్న పారిశుధ్య పనులను

- తరువాయి 2లో..

# ఇంజనీర్ నిహార్ 'మాయా' నిర్మాణం!




మొదటిపేజి తరువాయి

మార్చేశారు. కేవలం నివాస గృహం అని అనుమతి తీసుకున్న సదరు ఇంజనీర్, యజమానితో కుమ్మక్కై గ్రౌండ్ ఫ్లోర్‌లో షాపులను, మొదటి, రెండో మరియు అక్రమంగా నిర్మించిన మూడో అంతస్తుల్లో పూర్తిస్థాయి వాణిజ్య సముదాయం వచ్చేలా మార్పులు చేశారు. ఇలా ప్లాన్‌లో ఉన్న నివాస గదులను వ్యాపార గదులుగా మార్చడం వల్ల మున్సిపల్ కార్పొరేషన్ ఖజానాకు రావాల్సిన భారీ ఆదాయానికి గండి పడింది. ప్లాన్ ఆమోదించే సమయంలో ఇవన్నీ తెలిసే ఉండి కూడా, కేవలం కాసుల కోసం ఇంజనీరే స్వయంగా ఈ అక్రమ మార్పులకు స్కెచ్ గీయడం గమనార్హం.

**ట్రాఫిక్ నరకానికి నాంది.. భవిష్యత్తు తరాలకు శాపం!**

అనుమతికి మించి అంతస్తులు నిర్మించడం,చుట్టూ సెట్‌బ్యాక్ వదలక పోవడం వల్ల భవిష్యత్తులో పెను ప్రమాదాలు పొంచి ఉన్నాయి. పార్కింగ్ కోసం స్థలం వదలాల్సిన గ్రౌండ్ ఫ్లోర్‌లో యథేచ్ఛగా షాపులు నిర్మిస్తుండటంతో, ఇక్కడకు వచ్చే వాహనాలన్నీ రోడ్డు మీదే నిలపాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇప్పటికే కాకినాడ నడిబొడ్డున ఉన్న పులవర్తి వారి వీధి ట్రాఫిక్ సమస్యతో ఉక్కిరిబిక్కిరిఅవుతోంది. ఇలాంటి అడ్డగోలు నిర్మాణాల వల్ల ఆసమస్య మరింత జటిలమై,సామాన్య ప్రజలు ఆ వీధిలో నడవలేని పరిస్థితి వస్తుంది. ఇంజనీర్ స్వార్థం వల్ల జరిగే ఈ అక్రమ నిర్మాణం భవిష్యత్తు తరాలకు ట్రాఫిక్ నరకాన్ని కానుకగా ఇవ్వబోతోంది.

**మంత్రి హెచ్చరికలు.. ఇంజనీర్ లక్షల పంట!**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భవన నిర్మాణ రంగానికి ఎన్నో వెసులుబాట్లు కల్పించి గొప్ప వరాలు ఇచ్చింది. అయితే, వీటిని దుర్వినియోగం చేస్తే సహించేది లేదని పురపాలక శాఖ మంత్రి నారాయణఇప్పటికే గట్టిగా హెచ్చరించారు. "ప్లాన్‌కి వ్యతిరేకంగా నిర్మాణాలు జరిగితే భారీ జరిమానాలు, కూల్చివేతలు తప్పవు.. అక్ర మాలకు పాల్పడే స్ట్రక్చరల్ ఇంజనీర్లను జైలుకు సైతం పంపుతాం" అని మంత్రి జారీ చేసినఆదేశాలు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించాయి. ఇంతఘాటుగా ప్రభుత్వం కఠినచర్యలు తీసుకుంటున్న ప్పటికీ, ఇంజనీర్ నిహార్‌మాత్రం ఏమాత్రంభయంలేకుండాలక్షలాదిరూపాయలు దిగమింగు తూ అక్రమ నిర్మాణాలకు పాల్పడటంపైవిస్మయం వ్యక్తమవుతోంది.

**అధికారులకు విజ్ఞప్తి - తక్షణ చర్యలు:** చట్టాన్ని మరియు నిబంధనలను కాపాడాలని ప్రజలు కాకినాడ నగరపాలకసంస్థకమిషనర్ సత్య నారాయణ గారు,సిటీ ప్లానింగ్ అధికారి కృష్ణారావు గారిని వేడుకుంటున్నారు.

- **పిల్లర్ల తనిఖీ:** అధికారులు వెంటనే మంజూరైన ప్లాన్‌లో ఉన్న పిల్లర్ల స్థానాలను, ప్రస్తుత నిర్మాణాన్ని సరిపోల్చాలి.
- **లైసెన్స్ రద్దు:** నిబంధనలు అతిక్రమించిన సదరు ఇంజనీర్ (లైసెన్స్ నంబర్: 08/SE/2023/KAUDA) లైసెన్స్‌ను తక్షణమే రద్దు చేసి, బ్లాక్ లిస్టులో పెట్టాలి.
- **క్రిమినల్ కేసులు:** ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టి, అక్రమాలకు పాల్పడిన ఇంజనీర్ మరియు యజమానిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.
- **గత నిర్మాణాల విచారణ:** ఈ ఇంజనీర్ గతంలో చేసిన ప్లాన్లన్నింటినీ మళ్ళీ తనిఖీ చేయాలి.

జిల్లా కలెక్టర్ షాణ్మోహన్ మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి, ప్లాన్ కు విరుద్ధంగా ఉన్న ఈ నిర్మాణాన్ని కూల్చివేసి, అక్రమార్కులకు గుణపాఠం చెప్పాలని ప్రజలు కోరుతున్నారు.

## సత్యనారాయణ 'క్రైమ్' ప్లాన్: అధికారులను సైతం బురిడీ కొట్టించిన వైనం!

ఇంజనీర్ నీహార్ ఒక ఎత్తు అయితే.. ఇతను మరో రకం! ఇంజనీర్ పి.సత్యనారాయణ(లైసెన్స్‌నెం:0137/LTP/KKD/2018) అక్రమాల ను నడపడంలో ఆరితేరిన 'ట్రైన్డ్' నేరస్థుడిలా వ్యవహరిస్తున్నారు. కాకినాడ నగరంలోని ఆర్.ఆర్. నగర్ , 30వ రెవెన్యూ వార్డు, డోర్ నెం: 70-17-18/3 వద్ద జరుగుతున్న ఈ నిర్మాణం అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. అనుమతిపొందినప్లాన్(BA No: 1803/0288/B/KKD/MAI/2023) ప్రకారం అక్కడ కేవలం నివాస గృహం (Residential Building) మాత్రమే కట్టాలి. కానీ క్షేత్ర స్థాయిలో సత్యనారాయణ గీసిన 'అవినీతి స్కెచ్' చూస్తే సామాన్యుడి కి గుండె ఆగుతుంది. నిబంధనల ప్రకారం గ్రౌండ్ ఫ్లోర్ మొత్తం పార్కింగ్ కోసం వదలాలి, కానీ అక్కడ ఒక్క అడుగు సెట్ బ్యాక్ లేకుండా, బరితెగించి ఏకంగా 15నుండి16షాపులునిర్మిస్తుండటం గమనార్హం. ఇంతకన్నా దౌర్భాగ్యం, ఇంతకన్నా దారుణమైన అవినీతి మరొకటి ఉంటుందా? ప్లాన్‌లో ఇల్లు అని చెప్పి, పైన రెండు అంతస్తుల్లో అక్రమంగా కళ్యాణ మండపం లేపుతూ ట్రాఫిక్ నరకాన్ని సృష్టిస్తున్నారు. ఈఅక్రమ నిర్మాణాన్ని అధికారుల కళ్ళకు గంతలు కట్టి నడిపించడానికి, సదరు ఇంజనీర్ యజమాని నుండి ఏకంగా 10 లక్షల రూపాయలు వసూలు చేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ దారుణంపై బాధితులు జిల్లా కలెక్టర్ గారిని ఆశ్రయిస్తే, తన మేధస్సుతో అధికారులను సైతం తప్పుదోవ పట్టించి, విచారణ జరగకుండా 'మాయ' చేసి అక్రమ కట్టడాన్ని శరవేగంగా పూర్తి చేయిస్తున్న ఈ 'వృత్తిపరమైన నేరగాడి'పై క్రిమినల్ కేసులు నమోదు చేసి, లైసెన్స్ రద్దు చేయాల్సిందే!

# 'ఆదిత్య'లో ఘనంగా ప్రారంభమైన 'అవిన్య 2.0'





**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక జగన్నాథపురం ఆదిత్య పాఠశాలలో అవిన్య 2.0 అకడమిక్ ఫెయిర్-2016 ఎంఈవో-1 తాడి గణపతి సుబ్బారావు చేతులమీదుగా ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఎంఈవో సుబ్బారావు మాట్లాడుతూ ఇటువంటి అకడమిక్ ఫెయిర్ నిర్వహించడం వలన విద్యార్థులలో వివిధ నైపుణ్యాలు, సైన్స్ పట్ల పూర్తి అవగాహన కలుగుతాయని, ఇవి విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి మరియు సమాజం పట్ల వారి బాధ్యతను తెలియజేస్తాయని తెలిపారు. అకడమిక్ ఫెయిర్ నందు తెలుగు, హిందీ, ఇంగ్లీష్, మ్యాథ్స్, సైన్స్, సోషల్‌కు సంబంధించి సుమారు 250 ప్రాజెక్ట్సను ఎల్‌కెజీ నుండి 9వ తరగతి వరకు సుమారు 900 మంది విద్యార్థులు వారి ఉపాధ్యాయుల పర్యవేక్షణలో స్వయంగా తయారుచేసి ప్రదర్శించడం జరిగింది.

ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ఎన్.శృతిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో దాగివున్న వివిధ నైపుణ్యాలను వెలికితీసి, వారి సమగ్ర అభివృద్ధికి తోడ్పడడానికి తాము ఎల్లప్పుడూ ముందుంటామని, ఈ అవిన్య 2.0 విద్యార్థుల తల్లిదండ్రులందరినీ 6,7 తారీఖులలో రావలసిందిగా ఆహ్వానిస్తున్నామని తెలిచజేశారు.

పాఠశాల ప్రధానోపాధ్యాయని సుప్రజారాణి మాట్లాడులూ విద్యార్థులలోని కమ్యూనికేషన్ స్కిల్స్‌ను, వారిలో నిగూఢమైన శక్తిని వెలికితీసి వారి సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయడమే మా ధ్యేయమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ సత్యనాగవేణి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాల కోసం రహదారుల అభివృద్ధి

మొదటిపేజి తరువాయి

ప్రయాణించేందుకు మార్గాలు సుగమం కావాలని తెలిపారు. ఈ నేపథ్యంలో ముందస్తు ప్రణాళికతో ఆర్అండ్‌బి, మునిసిపల్, ట్రాఫిక్, ఇరిగేషన్ శాఖలు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. లేకపోతే అత్యవసర సేవలు అందించడంలో ఇబ్బందులు తలెత్తే అవకాశముందని పేర్కొన్నారు. కేవలం పుష్కరాల కోసం మాత్రమే కాకుండా నగర ప్రజలకు దీర్ఘకాలిక భద్రత, మెరుగైన రహదారులను అందించే దిశగా పనులు చేపట్టాలని ఎస్పీ డి నరసింహ కిషోర్ సూచించారు. అనంతరం గోదావరి రైల్వే స్టేషన్‌ను సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఈ పర్యటనలో ఎస్ఈ (ఇరిగేషన్) జి. శ్రీనివాస్ రావు, ఎస్ఈ (ఇంజనీరింగ్) రీటా, సిటీ ప్లానర్ జి.వి.ఎస్.ఎన్. మూర్తి, సీఐ (ట్రాఫిక్) నబీ తదితర అధికారులు పాల్గొన్నారు.

# పట్టణాల్లో పారిశుధ్య పడగ నీడలు.. కలెక్టర్ షణ్మోహన్ సీరియస్!

మొదటిపేజి తరువాయి

కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. వాటిలోని ముఖ్య అంశాలు ఇలా ఉన్నాయి..

- రోడ్ల పక్కన పేరుకుపోయిన పాత చెత్త, పిచ్చి మొక్కల తొలగింపు ప్రక్రియను తనిఖీ చేశారు.
- పలు చోట్ల పనులు నత్తనడకన సాగుతుండటాన్ని గమనించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.
- పారిశుధ్య నిర్వహణలో అలసత్వం వహించిన సిబ్బందికి అక్కడికక్కడే హెచ్చరికలు జారీ చేశారు.

**ఆరోగ్యకరమైన వాతావరణమే లక్ష్యం**

ఈ సందర్భంగా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ, పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడమే ఈ స్పెషల్ డ్రైవ్ ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు. "పారిశుధ్య పనులు కేవలం ఒక రోజుతో ముగిసేవి కావు, ఇవి నిరంతరం కొనసాగాలి. ముఖ్యంగా పట్టణ ప్రవేశ మార్గాల్లో ఎక్కడా వ్యర్థాలు కనిపించకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి" అని ఆదేశించారు. పనుల్లో వేగం పెంచి, త్వరితగతిన పురోగతి చూపాలని,బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ పర్యటనలో కాకినాడ నగరపాలక సంస్థ ఎస్ఇ వెంకటరావు, ఎంహెచ్ఓ డాక్టర్ పృధ్వీచరణ్‌తో పాటు సామర్లకోట, పెద్దాపురం, పిఠాపురం, గొల్లప్రోలు మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మైనార్టీ ప్రభుత్వ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు





**చింతూరు, మేజర్ న్యూస్ :** ముస్లిం మైనార్టీ ప్రభుత్వ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పడిన పోలవరం జిల్లా చింతూరు మండల కేంద్రంలోని యాసీన్ మసీదులో శుక్రవారం ముస్లిం సహోదరులకు రంజాన్ రోజా ఇస్తారు విందును ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముస్లిం మైనార్టీ సంక్షేమ కార్యక్రమంలో భాగంగా ఎంతో పవిత్రంగా నెల రోజులపాటు ముస్లిం సహోదరులు రోజా ఉపవాస దినములను పాటిస్తూ కఠోర నియమాలను నిర్వహిస్తూ మానసిక శారీరక రుగ్మతల నుండి విముక్తి కోరుతూ జరుపుకుంటున్న ఉపవాసా దీక్ష పరులకు ప్రభుత్వం ద్వారా ఉపవాస ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం పట్ల చింతూరు యాసిన్ మసీద్ కమిటీ ఎండి జిక్రియ, షేక్ దస్తగీర్, సయ్యద్ కిఫాయత్ తుల్లా, ఇమామ్ సాహెబ్ ఇజాజ్ అహ్మద్, హర్షం వ్యక్తం చేశారు. అనంతరం కమిటీ వారికి డిస్టిక్ మైనార్టీ వెల్ఫేర్ పోలవరం జిల్లా ఇన్చార్జ్ హెచ్.వి.ఎస్.మూర్తి, శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో త్రినాధ్, ప్రభాకర్ రావు సెట్విన్ సీఈవో మరియు గ్రామ పెద్దలు ప్రముఖ ఆయుర్వేద వైద్యులు మహమ్మద్ జమాల్ ఖాన్, ఎండి జహంగీర్, షహన్సా తదితరులు పాల్గొన్నారు.

# గౌరవ వేతనాలకై ఎంపీపీ, ఎంపీటీసిలు ఆందోళన



రంపచోడవరం, మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ఇప్పటి వరకు ఎంపీపీలకు, ఎంపీటీసీలకు గౌరవ వేతనాలు ఇవ్వకుండా కాలయాపన చేయడం విచారకరమని రంపచోడవరం ఎంపీపీ బంధం శ్రీదేవి శుక్రవారం పేర్కొన్నారు. ఈ విషయంపై అనేకమార్లు రాష్ట్ర స్థాయిలో కమీషనర్ ను కలసి తమ సమస్యలు వివరించగా వారు స్పందించలేదన్నారు. మండల పరిషత్ నిధులు వినయోగంపై విధించిన ఆంక్షలు, సిఎఫ్ఎమ్ఎస్ బిల్లు బకాయి నిధులు విడుదల గురించి తాడేపల్లి పంచాయతీ రాజ్ కమీషనర్ కార్యాలయం ఎదుట రాష్ట్ర నలుమూలల నుండి విచ్చేసిన ఎంపీపీలు ధర్నా నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రంపచోడవరం ఎంపీపీ బందం శ్రీదేవి, ఎంపీటీసీలు వంశీ కుంజం, నర్రి పాపారావు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా పంచాయతీ రాజ్ అసిస్టెంట్ కమీషనర్ మాట్లాడుతూ వారం రోజుల్లో గౌరవ వేతన బకాయిలు జమ చేస్తామని, మండల పరిషత్ నిధుల వినియోగంపై ఎటువంటి ఆంక్షలు లేవన్నారని తెలిపారు. ఇటీవల ఇచ్చిన ఉత్తర్వులు కేవలం పంచాయతీలకు మాత్రమే వరిస్తాయని, బకాయి సిఎఫ్ఎమ్ఎస్ బిల్లుల నిధులు త్వరితగతిన విడుదల అయ్యేందుకు కృషి చేస్తామని తెలియజేసారన్నారు.

# వెంకన్నకు రూ.60 లక్షల విలువ గల మఖర తోరణం బహుకరణ



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్** : కోనసీమ తిరుమల ఏడువారాల వెంకన్నకు రూ.60 లక్షల విలువ గల మఖర తోరణాన్ని శుక్రవారం అందించారు. తణుకుకు చెందిన పుణ్యమూర్తుల రామచంద్రస్వామి, సావిత్రి దంపతులు 350 గ్రాముల బంగారంతో సుమారు 60 లక్షల రూపాయల విలువగల మఖర తోరణం తయారు చేయించడం జరిగింది. వారు కుటుంబీకులతో కలిసి చైర్మన్ ముదునూరి వెంకటరాజు, డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావుకు అందించారు. ఈ మఖర తోరణమును సంప్రోక్షణ నిర్వహించి స్వామివారికి అలంకరించారు. ఈ సందర్భంగా భక్తులను డిసి అభినందించారు.

# బాధితులకు శిక్ష - నిందితులకు రక్ష

**- అధికార పక్షం వైఖరిపై మండిపడిన మాజీ ఎమ్మెల్యే**



**బిక్కవోలు, మేజర్ న్యూస్ :** అనపర్తి నియోజకవర్గంలో అధికార పార్టీ నేతల వైఖరి చాలా దారుణంగా ఉందని, దాడులు, దౌర్జన్యాలు మితిమీరిపోతున్నాయని, బాధితులకు శిక్ష వేస్తూ నిందితులకు రక్షణ కల్పిస్తూ అధికార పక్షం వ్యవహరిస్తుందని అనపర్తి మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంగపురం బాలికపై టీడీపీ నేత కుమారుడు అత్యాచారయత్నం చేస్తే బాధితురాలు, బాధితురాలి కుటుంబానికి న్యాయం చేయవలసింది పోయి వారినే జైలుకు పంపడం కొత్త న్యాయ వ్యవస్థను సూచిస్తోందని అన్నారు. నియోజకవర్గంలో వరుసగా రెండు హత్యలు, ఒక అత్యాచార యత్నం జరిగినప్పటికీ స్థానిక ఎమ్మెల్యే కనీసం బాధిత కుటుంబాలను పరామర్శించకపోవడం ఆయనలోని మానవత్వ రాహిత్యాన్ని చూపిస్తోందని అన్నారు. పోలీసులు కూడా అధికార పక్షం చెప్పు చేతల్లో ఉన్నారని అన్నారు. నేరస్థులకు అధికార పక్షం అండగా ఉంటున్నారనే ధీమాతోనే ఇలాంటి దారుణాలు పెరుగుతున్నాయని ఆయన తీవ్రంగా విమర్శించారు. నియోజకవర్గంలో జరుగుతున్న దౌర్జన్యాలను ప్రోత్సహిస్తూ నేరస్థులకు రక్షణ కల్పించే రాజకీయ ధోరణి ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని, ఇటువంటి చర్యలకు పాల్పడుతున్న అధికారపక్ష నేతలు, నాయకులు భవిష్యత్తులో ప్రజల తీర్పును తప్పక ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు.

# అగ్నివీర్ రిక్రూట్మెంట్ ర్యాలీలో యువతకు అవకాశం

**- జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ప్రకటన**



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అగ్నివీర్ వాయు ఓపెన్ రిక్రూట్మెంట్ ర్యాలీ - 2026లో యువతీ యువకులు పాల్గొనవచ్చునని పోలవరం (రంపచోడవరం) ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన యువతీ యువకులు కోసం ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఆధ్వర్యంలో అగ్నివీర్ వాయు ఓపెన్ రిక్రూట్మెంట్ ర్యాలీ-2026 నిర్వహిస్తున్నారని తెలిపారు. పోలవరం జిల్లాకు చెందిన అర్హులైన అభ్యర్థులు రిక్రూట్మెంట్ ర్యాలీలో పాల్గొని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేసారు. గుంటూరు నాగార్జున నగర్‌లో ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో ర్యాలీ నిర్వహిస్తారన్నారు. అవివాహిత పురుష, మహిళా అభ్యర్థులు మాత్రమే దీనికి అర్హులని తెలిపారు. అభ్యర్థులు 02-07-2005 నుండి 02-01-2009 మధ్య జన్మించి ఉండాలని, కనీస ఎత్తు 152 సెంటీమీటర్లు ఉండాలని, విద్యార్హతలు ఏదైనా స్ట్రీమ్‌లో ఇంటర్మీడియట్/డిగ్రీ/3 సంవత్సరాల ఇంజినీరింగ్ డిప్లొమా / 2 సంవత్సరాలు వృత్తి విద్య ఉత్తీర్ణత సాధించాలన్నారు. మొత్తం మార్కుల్లో కనీసం 50శాతం, ఇంగ్లీష్‌లో 50 శాతం మార్కులు తప్పనిసరిగా ఉండాలన్నారు.అలాగే 10వ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ సర్టిఫికెట్లు డోమిసైల్ సర్టిఫికెట్, ఎన్ సి సి సర్టిఫికెట్ (ఉంటే),ఆధార్‌కార్డు, యాక్టివ్ ఇమెయిల్ ఐడీ, మొబైల్ నంబరు, కలర్ ఫోటోలు--10, ప్రతీ సర్టిఫికెట్‌కు 6 జిరాక్స్ కాపీలు ఉండాలన్నారు. 9-03-2026న ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మహిళా అభ్యర్థులకు, 12-03-2026న ఆంధ్రప్రదేశ్ పురుష అభ్యర్థులకు, 15-03-2026న తెలంగాణ పురుష అభ్యర్థులకు ర్యాలీ ఉంటుందని తెలిపారు. ఉదయం 6.00 గంటల నుండి 10.00 గంటల లోపు రిపోర్ట్ చేయాలని, పోలవరం జిల్లాకు చెందిన అర్హులైన అభ్యర్థులు ఈ రిక్రూట్మెంట్ ర్యాలీలో పాల్గొని అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి తెలియజేశారు.

## ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి

ప్రాంతీయ కార్యాలయం : కాకినాడ.

ప్లాట్ నెం.2, ఐడిఎ, రమణయ్యపేట, కాకినాడ - 533 005.

### పర్యావరణ సంబంధిత ప్రజాభిప్రాయ సేకరణ ప్రకటన

పర్యావరణము, అడవులు మరియు వాతావరణ మార్పు మంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం వారిచే జారీచేయబడిన ఎన్విరాన్‌మెంటల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ నోటిఫికేషన్ తేది.14.09.2006 మరియు వాటి సవరణలకు అనుగుణంగా ప్రకటించునది ఏమనగా **తూర్పు గోదావరి జిల్లా, సీతానగరం మండలం, సీతానగరం గ్రామం, సీతానగరం బ్లాక్-3 లోని సర్వే నెం.: 216-1, 216-1A, 216-1B, 216-2 & 216-3** నందలి **4.719** హెక్టర్ల ప్రాంతంలోని **సాధారణ ఇసుక మైనింగ్ కొరకు** ప్రతిపాదన గురించి పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ జరుపబడును. ప్రతిపాదిత ప్రాజెక్ట్ కార్యకలాపాలకు కంపెనీ వారు ఇచ్చిన వివరములు ఈ క్రింద పొందుపరచబడినవి.

1. **ప్రాజెక్టు ఆఫీస్ పేరు మరియు చిరునామా:** సాధారణ ఇసుక మైనింగ్ కొరకు సర్వే నెం.: 216-1, 216-1A, 216-1B, 216-2 & 216-3 నందలి సీతానగరం బ్లాక్-3, సీతానగరం గ్రామం, సీతానగరం మండలం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-533287.
2. **ప్రాజెక్టు ప్రతిపాదిత ప్రాంతం మరియు విస్తీర్ణం:** 216-1, 216-1A, 216-1B, 216-2 & 216-3 నందలి సీతానగరం బ్లాక్-3, సీతానగరం గ్రామం, సీతానగరం మండలం, తూర్పు గోదావరి జిల్లా, విస్తీర్ణం : **4.719** హెక్టర్లు
3. **సంప్రదించవలసిన అధికృత వ్యక్తి పేరు, చిరునామా మరియు టెలిఫోన్ నెం.:** శ్రీ డి.ఫణిభూషణ్ రెడ్డి, మొబైల్ నెం.: 9100688824 **చిరునామా :** జిల్లా మైన్స్ & జియాలజి అధికారి, జిల్లా మైన్స్ & జియాలజి కార్యాలయం, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా.
4. **ప్రతిపాదిత ప్రాజెక్టు యొక్క వ్యయం :** **రూ.17.0 లక్షలు** (అక్షరాల పదిహేడు లక్షల రూపాయల మాత్రమే)
5. **ప్రతిపాదిత ప్రాజెక్ట్ యొక్క వ్యాపార స్వభావం ఉత్పత్తి సామర్థ్యం :** సాధారణ ఇసుక మైనింగ్: సంవత్సరానికి 1,41,570 క్యూబిక్ మీటర్లు.
6. **ప్రజాభిప్రాయ సేకరణ : తేది, సమయం మరియు ప్రదేశం :**
   **తేది : 08.04.2026**
   **సమయం : ఉదయం 11:00 గం॥లకు**
   **ప్రదేశం : సీతానగరం గ్రామ పంచాయితి ఆఫీస్, సీతానగరం గ్రామము సీతానగరం మండలం, తూర్పుగోదావరి జిల్లా.**
7. **ప్రాజెక్టుకు సంబంధించిన తెలుగు మరియు ఇంగ్లీష్ నందు గల కార్య నిర్వాహక సారాంశము మరియు డ్రాఫ్ట్ ఇ.ఐ.ఎ. రిపోర్టు యొక్క ప్రతులు ప్రజల పరిశీలనార్థం లభ్యమగు ప్రదేశము(లు):**
   a) కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్ వారి కార్యాలయం, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా.
   b) ముఖ్య కార్యనిర్వహణాధికారి వారి కార్యాలయం, జిల్లా పరిషత్, కాకినాడ.
   c) జనరల్ మేనేజర్ వారి కార్యాలయం,జిల్లా పరిశ్రమల కేంద్రం, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా.
   d) డిప్యూటీ డైరెక్టర్(యస్), పర్యావరణ మరియు అటవీ మంత్రిత్వ శాఖ కార్యాలయం మరియు క్లైమేట్ ఛేంజ్, భారత ప్రభుత్వం, సమీకృత ప్రాంతీయ కార్యాలయం (ఐఆర్ఒ), గ్రీన్ హౌస్ కాంప్లెక్స్, గోపాల్‌రెడ్డి రోడ్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్.
   e) జాయింట్ చీఫ్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, జోనల్ ఆఫీస్, మాధవధార, ఉడా కాలని, మాధవధార మెయిన్ రోడ్డు, విశాఖపట్నం-18.
   f) జిల్లా మైన్స్ & జియాలజి వారి కార్యాలయం, రాజమహేంద్రవరం, తూర్పు గోదావరి జిల్లా.
   g) తహసీల్దార్ వారి కార్యాలయం, సీతానగరం మండలం, తూర్పు గోదావరి జిల్లా.
   h) మండల పరిషత్ డెవలప్‌మెంట్ వారి కార్యాలయం, సీతానగరం మండలం, తూర్పు గోదావరి జిల్లా.
   i) పంచాయితి సెక్రటరి వారి కార్యాలయం, సీతానగరం గ్రామం, సీతానగరం మండలం, తూర్పు గోదావరి జిల్లా.
   j) పర్యావరణ ఇంజనీర్ వారి కార్యాలయం, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, రీజనల్ ఆఫీస్, ప్లాట్ నెం.2, ఐడిఎ, రమణయ్య పేట, కాకినాడ.

సంబంధిత ప్రజలు వారి సలహాలు, అభిప్రాయాలు, వ్యాఖ్యలు మరియు అభ్యంతరములు ఏమైనా ఉన్నట్లయితే ఈ ప్రకటన ప్రచురించబడిన 30 రోజుల లోపు తెలుపవలసినదిగా కోరడమైనది. పైన పేర్కొనబడిన విధముగా సంబంధిత ప్రజలు ఎవరైనా తమ వ్రాతపూర్వకమైన సలహాలను, అభిప్రాయాలను ఈ దిగువ సంతకం చేయబడిన అధికారి, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణమండలి వారికి పంపవచ్చును. సంబంధితులందరూ పైన తెలుపబడిన తేదీ, ప్రదేశమున బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొని తమ అభిప్రాయాలు తెలుపవచ్చును.

ప్రదేశం : కాకినాడ
తేది : **06-03-2026**

సం/- పర్యావరణ ఇంజనీర్,
ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి, ప్రాంతీయ కార్యాలయము, కాకినాడ.

సూర్య www.suryaa.com

మీరు చందాదారులుగా చేరాలనుకుంటున్నారా..
సకాలంలో పేపరు అందడం లేదా...
సంప్రదించండి సెల్ : 9989800678

అతి తక్కువ ఖర్చుతో పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, పేరు మార్పు, లీగల్ ప్రకటనలకు, మీ కార్యక్రమాలకు సంబంధించిన వార్తలు ఏవైనా సరే
సంప్రదించండి. సెల్ : 9032209779

# కిమ్స్ వైద్య కళాశాలలో విద్యార్థులకు ఆత్మహత్య నివారణపై శిక్షణ



**అమలాపురం, మేజర్ న్యూస్ :** కిమ్స్ వైద్య కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థులకు ఆత్మహత్య నివారణ గేట్‌కీపర్ శిక్షణా కార్యక్రమం శుక్రవారం జరిగింది. మానసిక క్షోభకు గురైన వారికి హెల్ప్ లైన్ ద్వారా నివారిచవచ్చునని డా. సలాం తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు కిమ్స్ వైద్య కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థులకు డా. ఎం.టీ.ఆర్.యూనివర్సిటీ ప్రతినిధులు, భావోద్వేగ అంచనా మరియు తక్షణ చర్యలపై, ఆత్మహత్య నివారణ గేట్‌కీపర్ ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించినట్లు కిమ్స్ డీన్ డా. ఆనంద్ ఆచార్య తెలిపారు. మానసిక క్షోభకు గురైనవారిని తోటి విద్యార్థులు లేదా ఉపాధ్యాయులు వెంటనే గుర్తిస్తే ఆత్మహత్యలను ఆపగలమని ఆయన తెలిపారు. గణాంకాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ఆత్మహత్యలలో 28% ప్రధానంగా 15-39 సంవత్సరాల వయస్సు గల వారి ఆత్మహత్యలు భారత దేశం లోనే జరుగుతున్నాయని, భారతదేశంలో ఈ ఆత్మహత్యలు ప్రతి సంవత్సరం 4 శాతం పెరుగుతూ, 2022లో 1.71 లక్షల మంది, 2019లో 10,335 మంది, 2020లో 12,526 మంది, 2021లో 13,000 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నట్లు కిమ్స్ వైస్ ప్రిన్సిపాల్ డా.రేణు సులఖే తెలిపారు. దేశవ్యాప్తంగా గత ఐదేళ్లలో 120కి పైగా వైద్య విద్యార్థుల ఆత్మహత్యలకు పాల్పడ్డారని, వారిలో చాలామంది హెచ్చరిక సంకేతాలను ప్రదర్శించారు అని, కొందరు మరణానికి ముందు మానసిక వైద్య సహాయం కోరుతున్నారని కిమ్స్ మానసిక వైద్య విభాగాధిపతి డాక్టర్ అబ్దుల్ సలాం తెలిపారు. పరీక్షలలో ఒత్తిడి నిర్వహణ, మానసిక క్షోభకు సంబంధించిన హెచ్చరిక సంకేతాలను గుర్తించడం మరియు సహాయం కోరడం, భావోద్వేగ ప్రథమ చికిత్స అందించడం మరియు సానుకూల మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించడం వంటి అంశాలలో విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం ద్వారా, అటువంటి లక్షణాలను ముందుగా గుర్తించి తగిన సహాయాన్ని అందించడం, తద్వారా అనేక మంది విద్యార్థుల ప్రాణాలను కాపాడగలమని డా. సలాం తెలిపారు. ఇటువంటి మానసిక క్షోభకు గురైన వారికి సహాయం కోసం హెల్ప్ లైన్ నెంబర్ 14416 ఏర్పాటు చేయబడినదని దీనిపై విద్యార్థులందరికీ అవగాహన కల్పించాలని డా.సలాం తెలిపారు. డాక్టర్ ఎన్.టి.ఆర్ యూనివర్శిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్, ఆంధ్రప్రదేశ్ మరియు ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ల మధ్య 5 సంవత్సరాల అవగాహన ఒప్పందంలో భాగంగా మొదటి సంవత్సరం వైద్య విద్యార్థులకు మానసిక మరియు ఆత్మహత్యల బాధను ఎదుర్కొంటున్న విద్యార్థుల కోసం ముందస్తు గుర్తింపులో శిక్షణ ఇవ్వడం తద్వారా ఆత్మహత్యలను నివారించడం ఈ కార్యక్రమ లక్ష్యం అని ఈ శిక్షణ కార్యక్రమ సమన్వయ కర్త డా.రేఖా కుమారి తెలిపారు. ఇప్పటివరకు, 2023 నుండి ఏపిలో 10,000 మంది మొదటి సంవత్సరం వైద్య విద్యార్థులు ఈ ఆత్మహత్య నివారణ గేట్‌కీపర్ శిక్షణను పొందారని డా.రేఖా కుమారి తెలిపారు.

యూనివర్సిటీ నుండి డా. తేజోవతి మరియు డా. గిరీష ఈ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 200 మంది కిమ్స్ ఎం.బి.బి.ఎస్. ప్రథమ సంవత్సరం విద్యార్థులు మరియు వైద్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఇటువంటి ఉపయోగకరమైన కార్యక్రమాల నిర్వాహకులను కిమ్స్ చైర్మన్ కె.వి.వి.సత్యనారాయణరాజు మరియు ఎం.డి.సర్ రవి కిరణ్ వర్మ అభినందించారు.

# జిల్లా పోలీసు కార్యాలయంలో "ఓపెన్ హౌస్" కార్యక్రమం నిర్వహణ

**కాకినాడ,మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం కాకినాడ జిల్లా పోలీసు కార్యాలయం నందు "ఓపెన్ హౌస్" కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి కాకినాడ సబ్ డివిజన్ పరిధిలోని మహిళా పోలీసు అధికారులు మరియు మహిళా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ జి.బిందు మాధవ్ ప్రారంభించి, మహిళా సాధికారత, మహిళల భద్రత మరియు సమాజంలో మహిళల పాత్రపై అవగాహన కల్పిస్తూ అందరితో కలిసి మహిళా సాధికారత ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా మహిళా పోలీసు సిబ్బంది తమ అభిప్రాయాలు, సూచనలు మరియు అనుభవాలను పంచుకున్నారు. పోలీసు శాఖలో మహిళల పాత్ర మరింత బలపడాలని, మహిళలు తమ విధుల్లో ధైర్యంగా ముందుకు సాగాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఏఎస్పీ పాటిల్



దేవరాజ్ మనీష్, ఆర్మ్డ్ రిజర్వ్ డీఎస్పీ శ్రీహరి, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు మరియు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేతకాక కులమత విద్వేషాలను రెచ్చగొడుతున్న కూటమి ప్రభుత్వం

**- ఏదో ఒక వర్గానికి మంత్రి కాదు అచ్చెం నాయుడు**



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** శాసన మండలిలో టీటీడీ లడ్డు చర్చలో భాగంగా రాష్ట్రమంత్రి అచ్చెన్నాయుడు రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న శాసనమండలి చైర్మన్ మోషన్ రాజు మీద చేసిన వ్యాఖ్యలు వారి అహంకారాన్ని సూచిస్తుందని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నానని వైయస్సార్సీపి యువ నాయకుడు, ఐటి వింగ్ అధ్యక్షులు రాజ్ కుమార్ తెలిపారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్రానికి మంత్రిగా ఉన్న అచ్చెన్నాయుడు ఈ రాష్ట్రంలో ఉన్న అన్ని కులాలకు మతాలకు అతీతంగా మంత్రి అని, ఆయన సామాజిక వర్గానికో లేక ఆయన మతానికి మంత్రి కాదని, అసలు రాష్ట్రంలో ఎన్నడు లేనంతగా ఇలాంటి పరిణామం చోటుచేసుకోవడం దారుణం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నుండి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వరకు కూడా ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి మొన్న హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా కల్తీ లడ్డు అని అసత్య ప్రచారం చేసి సిట్ నివేదికతో కంగుతిని అదికాస్తా మొహలమీదే తగిలేసరికి ఇప్పుడు క్రైస్తవులు ముస్లిములు అని విభజించి మాట్లాడటం సహించారనిది, ఈరోజు భారత దేశంలో విద్యా వైద్యం, టెక్నాలజీ వచ్చాయి అంటే అవి క్రైస్తవ సంస్థల మిషనరీల ద్వారానే అనే విషయం గుర్తుంచుకోవాలని హితువు పలికారు. మీరు క్రైస్తవులమీద ఇంత బురద జల్లుతున్నారు అంటే మీలో కుల, మత వివక్ష ఎంతగా ఉంది అనేది అర్థమవుతుంది, అధికారం శాశ్వతం కాదని తీరు మార్చుకోకపోతే కూటమి ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని ఆయన పేర్కొన్నారు.

# సైబర్ నేరాలు, పోక్సో చట్టం తదితర విషయాలపై అవగాహన

**- అంతర్జాతీయ మహిళా దినోత్సవ ప్రాముఖ్యతను విద్యార్థినులకు వివరించిన ఎస్సై ఎస్ లక్ష్మీకాంతం**



**ప్రత్తిపాడు, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎస్సై ఎస్.లక్ష్మీకాంతం విద్యార్థినీలకు పలు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ లక్ష్మీకాంతం మాట్లాడుతూ ముందుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం అంటే మహిళల సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ విజయాలను గుర్తించి గౌరవించే రోజు అని, లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడం, మహిళా సాధికారతను చాటడం, మహిళల హక్కుల గురించి అవగాహన కల్పించడం ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యమని విద్యార్థినులకు వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్సై ఎస్ లక్ష్మీకాంతం ప్రజలకు బాల బాలికల చట్టాలపై అవగాహన కల్పించారు. మహిళలు, పిల్లల రక్షణకు ఉన్న చట్టాలు, ముఖ్యంగా ఫోక్సో చట్టం గురించి వివరించారు. సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, స్టేషన్ సిబ్బంది గోవింద్ పాల్గొన్నారు.

# మంత్రి సుభాష్ అభివృద్ధి పనులకు ఆకర్షితులై

## తెలుగుదేశం పార్టీలోకి 70 మంది వైసీపీ కార్యకర్తలు చేరికలు

**- సాదరంగా ఆహ్వానించిన కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం**



**కె.గంగవరం, మేజర్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని రామచంద్రపురం నియోజకవర్గం కె.గంగవరం మండలం దంగేరు గ్రామానికి చెందిన సుమారు 70 మంది వైసీపీ కార్యకర్తలు కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారందరికీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పరిపాలన దక్షత, ప్రజలకు అందిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు తమను ఎంతో ఆకర్షించాయని తెలిపారు. కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రానికి, నియోజకవర్గానికి సమగ్ర అభివృద్ధి సాధ్యమని నమ్మి తెలుగుదేశం పార్టీలో చేరినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని సమపాళ్లలో ముందుకు తీసుకెళ్తూ రాష్ట్రాన్ని సువర్ణమయంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, మంత్రి వాసంశెట్టి సుభాష్ చేస్తున్న కృషి ప్రశంసనీయమని అన్నారు. మంత్రి సుభాష్ రామచంద్రపురం నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం రేయింబవళ్లు కృషి చేస్తూ ఇప్పటివరకు రూ.220 కోట్లకు పైగా అభివృద్ధి నిధులను మంజూరు చేయించారని పేర్కొన్నారు. రానున్న పుష్కరాలకు మరో 100 కోట్లు రానున్నాయన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం చేపడుతున్న కార్యక్రమాలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతున్నాయని తెలిపారు. పార్టీలో చేరిన వారందరూ కూటమి నాయకులతో సమన్వయం చేసుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, సర్పంచులు కొప్పిశెట్టి రమణ, కొత్తపల్లి అరుణ, కూటమి పార్టీ నాయకులు కాటే సుబ్రహ్మణ్యం, నిడదవోలు సుబ్రహ్మణ్యం, బలుసు శివప్రసాద్, దంగేటి నాగేశ్వరరావు, చొల్లంగి ఎదురులయ్య, కూటమి పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కబ్జా కోరల్లో ఇరిగేషన్ స్థలాలు





**– బొబ్బర్లంక నుంచి రావులపాలెం వరకు ఆక్రమణలు**

**– చోద్యం చూస్తున్న ఇరిగేషన్ ఆర్ అండ్ బి అధికారులు**

**– రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలు పోతున్నా...స్పందించని వైనం**

**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ఇరిగేషన్ ఆర్అండ్ బీ అధికారులు మామూలు మత్తులో జోగుతుండడంతో బొబ్బర్లంక అమలాపురం రాష్ట్రీయ రహదారి బొబ్బర్లంక నుంచి రావులపాలెం వరకు ఇరిగేషన్ స్థలాలు, ఆర్ అండ్ బి రోడ్లు కబ్జాకు గురవుతున్నాయి కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి నిత్యం లక్షలాదిమంది భక్తులు తరలివస్తుండడంతో బొబ్బర్లంక ఆర్ అండ్ బి రోడ్డు వాహనాల రాకపోకలతో వేలాదిమంది భక్తులతో రద్దీగా ఉంటుంది. రోడ్డు వెంబడి ఉన్న ఇరిగేషన్ స్థలాలను కొందరు అక్రమార్కులు ఆక్రమించుకుని రాత్రికి రాత్రే శాశ్వత కట్టడాలు నిర్మించి వాటిని దర్జాగా రోజుకు 800 అద్దెకు ఇచ్చి లక్షలాది రూపాయలు ఆర్జిస్తున్నారు. బ్రాందీ షాప్ సమీపంలో రోడ్డు మీదే వివిధ దుకాణాలు పెట్టి రోడ్లను కూడా ఆక్రమించి అడిగిన వారిపై దురుసుగా ప్రవర్తిస్తూ వ్యాపారాలు చేసుకుంటున్నారు. దీంతో వాహనదారులు అటు వెళ్లాలంటే హడలెత్తిపోతున్నారు. అలాగే వద్దివర్రు నుంచి ఆత్రేయపురం వరకు రావులపాలెం నుంచి వాడపల్లి వరకు కోట్లాది రూపాయలతో నిర్మించిన ఆర్ అండ్ బి రోడ్లు కూడా ఆక్రమణలకు గురవుతున్నాయి. కొద్దిపాటి జాగా ఉంటే వాటిపై అక్రమార్కులు కన్నేసి శాశ్వత కట్టడాలు నిర్మిస్తున్నారు. ఆర్ అండ్ బి రోడ్డుకు రక్షణగా ఇరువైపులా ఏర్పాటు చేసే బెర్ములుతో పాటు మరో రెండు అడుగులు రోడ్డు ఆక్రమించి రేకుల షెడ్లు ఏర్పాటు చేస్తున్న ఆర్ అండ్ బి అధికార యంత్రాంగం నోరు మెదపకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. అలాగే తాజాగా వద్దిపర్రు రేవులో భారీ ఎత్తున కట్టడం నిర్మిస్తున్న ఏ అధికారి పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది. రోడ్లపై రాకపోకలు సాగించే ప్రయాణికులు ఇరుకు దారుల్లో ప్రమాదాల బారినపడి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. శనివారం వచ్చిందంటే ట్రాఫిక్ రద్దీతో బొబ్బర్లంక రావులపాలెం ఆర్ అండ్ బి రోడ్డు పై ఏ క్షణాన ఏం జరుగుతుందో జరిగే ప్రమాదాల్లో ఎంతోమంది ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు కోకొల్లలు. అయినా మండల స్థాయి అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయం. అలాగే ఉచ్చిలి నుండి ఆత్రేయపురం లాకుల వరకు ఉన్న పూతరేకుల షాపులు రోడ్డుపై ఉండడంతో ప్రయాణికులు పడుతున్న కష్టాలు అన్నీ ఇన్ని కావు. ఆక్రమణలకు గురవుతున్న ఇరిగేషన్ ఆర్అండ్బి స్థలాలు కుచించుకుపోతున్న పంట కాలువలను రక్షించాలంటే రాజకీయ నాయకుల జోక్యం లేకుండా జిల్లా అధికార్లు, ఆర్అండ్బి, ఇరిగేషన్ అధికారులు సంయుక్తంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించి కబ్జాదారుల కోరల నుండి ఇరిగేషన్ ఆర్అండ్బి స్థలాలు ఆక్రమణలను అరికట్టాలని పలువురు కోరుతున్నారు.

## మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి - ఎస్సై వి.మౌనిక



పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : మహిళలకు చట్టాలు, సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని, ఎస్సై వి.మౌనిక తెలిపారు. శుక్రవారం కాకినాడ జిల్లా ఎస్.పి. జి.బిందుమాధవ్, పెద్దాపురం డిఎస్పి కె.వి.వి.సత్యనారాయణ సూచనల మేరకు సిఐ విజయశంకర్ ఆధ్వర్యంలో ఎస్సై వి.మౌనిక అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని, మహిళలకు, అంగన్వాడీ సిబ్బందికి, స్దానిక పోలీస్ స్టేషన్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై వి.మౌనిక మాట్లాడుతూ మహిళలకు ఉన్న చట్టాలపై ప్రతీ మహిళ అవగాహన కలిగి ఉండాలని, అలాగే సైబర్ నేరాల పట్ల మోసపోకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై వివరిస్తూ డ్రగ్స్ నివారణ కొరకు పలు సూచనలు తెలియజేయడం జరిగింది. ఈ సమావేశంలో మహిళా పోలీసులు, అంగన్వాడీ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అదర గొట్టిన ఆటవిడుపు




**– అల్లూరి సీతారామరాజు వేషధారణలో అలరించిన మంత్రి వాసంశెట్టి సుభాష్**

**– తమ ప్రతిభను ప్రదర్శించిన ప్రజా ప్రతినిధులు**

**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్య బ్యూరో :** ఆంధ్రప్రదేశ్ శాసనసభ సమావేశాల చివరి రోజు సందర్భంగా నిర్వహించిన ఆటవిడుపు కార్యక్రమం ఆధ్యాంతం కన్నుల పండుగగా.. సరదాగా... ఉల్లాసంగా ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమంలో కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు వేషధా రణలో పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు. సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులు దేశ స్వాతంత్ర్యం కోసం చేసిన త్యాగాలు తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని తెలిపారు. అల్లూరి సీతారామరాజు వంటి మహనీయుల ధైర్యసాహసాలు, దేశభక్తి యువతకు ఆదర్శమని అన్నారు. శాసనసభ సమావేశాల చివరి రోజు నిర్వహించిన ఆటవిడుపు కార్యక్రమంలో పలువురు ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు వివిధ వేషధారణలతో పాల్గొని సందడి చేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ అల్లూరి సీతారామరాజు వేషధారణలో కనిపించడం అందరి దృష్టిని ఆకర్షించింది. అక్కడకు వచ్చిన ప్రజాప్రతినిధులు, అధికారులు మంత్రి సుభాష్ను అభినందించారు. ఆయనతో కలిసి ఫోటోలు దిగుతూ కార్యక్రమాన్ని ఆనందంగా గడిపారు.అల్లూరి సీతారామరాజు వంటి మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ వారి స్ఫూర్తితో ప్రజాసేవలో ముందుకు సాగాలని మంత్రి సుభాష్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు నాయుడుతో పాటు ప్రజా ప్రతినిధులు పాల్గొని సందడి చేశారు.

## జిల్లాలో పకడ్బందీగా జనగణన

**– శిక్షణా కార్యక్రమాన్ని పరిశీలించిన జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న 16వ జనాభా గణన ప్రక్రియను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు సిద్ధం కావాలని జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ అన్నారు. స్థానిక కలెక్టరేట్ వివేకానంద హల్ లో ఏర్పాటు చేసిన మొదటి దశ 'గృహాల జాబితా, గృహ వసతుల గణన' శిక్షణా కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ పాల్గొని, శిక్షణ జరుగుతున్న తీరును పరిశీలించారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ మాట్లాడుతూ.. మార్చి 6 నుండి 8 వరకు మూడు రోజుల పాటు జరుగుతున్న ఈ శిక్షణలో జనగణన డేటా సేకరణపై అధికారులు పూర్తి అవగాహన పెంచుకోవాలని పిలుపునిచ్చారు. "మన గణన – మన భవిష్యత్తు" అనే నినాదంతో జరుగుతున్న ఈ మహా యజ్ఞం దేశ ప్రగతికి దిక్సూచి వంటిదని, సేకరించే ప్రతి అంకె అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనకు పునాది అని ఆయన స్పష్టం చేశారు. గృహ నిర్మాణం, తాగునీరు, మరుగుదొడ్డి, విద్యుత్, ఇంటర్నెట్ వంటి 33 కీలక అంశాలపై సమగ్ర సమాచారం సేకరించాల్సి ఉంటుందని, సేకరించిన సమాచారాన్ని గోప్యంగా ఉంచడం చట్టరీత్యా బాధ్యతని జేసీ అపూర్వ భరత్ స్పష్టం చేశారు.

శిక్షణ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి టి.తిప్పేనాయక్, జనగణన జాయింట్ డైరెక్టర్ సాయి శేకర్, జెడ్పీ సీఈవో లక్ష్మణరావు, సీపీవో పీత్రినాథ్, ఏడీసీ కేపీ. సుధాకర్, అన్ని మండలాల తహశీల్దార్లు, ఎంపీడీవోలు కలెక్టరేట్ వివిధ విభాగాల అధిపతులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## ఇఫ్తార్ విందు మతసామరస్యానికి ప్రతీక

**– కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్**




**కాకినాడ, మేజర్ న్యూస్ :** పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలతో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీక అని కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం కాకినాడ జె.రామారావుపేట షరీఫ్ వీధిలో గల ఎంఎం కమ్యూనిటీ హాల్ మక్కా మజ్జిద్ కమిటీ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో అన్ని మతాలకు స్వేచ్ఛాయుత వాతావరణాన్ని కూటమి ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. ఇఫ్తార్ విందులలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మక్కా మస్జిద్ కమిటీ అధ్యక్షులు అష్ణ అలీ, సభ్యులు సయ్యద్ మోహిన్, వైస్ ప్రెసిడెంట్ యూసఫ్ జానీ, వల్లి భాష, అహ్మద్ అలీషా, భాష, మోహిద్దీన్, 21 వార్డ్ జనసేన పార్టీ అధ్యక్షులు మండపాక దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రాజవొమ్మంగిలో ఓపెన్ హౌస్ కార్యక్రమం



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** సర్కిల్ పరిధిలోని రాజవొమ్మంగి పోలీస్ స్టేషన్లో స్థానిక ఎస్సై శివకుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు.

ఆయుధాలు ఉపయోగించే తీరు, పనిచేసే విధానం, పోలీస్ విధులు, శాంతి భద్రతలు, చట్టాలపై అవగాహన తదితర వాటిపై ఎస్సై శివకుమార్ విద్యార్థులకు వివరించారు.

# సోషల్ యాక్టివిస్ట్ ఉదయభాస్కరరావును సన్మానించిన శ్రీ విష్ణు విద్యా సంస్థల చైర్మన్ కె.వి విష్ణురాజు



**పెరవలి, మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లోని పేదలు మరియు మధ్యతరగతి ప్రజలకు చౌకగా, నాణ్యమైన దంత వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్న సోషల్ యాక్టివిస్ట్ సలాది ఉదయభాస్కరరావును శ్రీ విష్ణు విద్యా సంస్థల చైర్మన్ కె.వి.కృష్ణంరాజు ఘనంగా సన్మానించారు. మార్చి 5వ తేదీ గురువారం ఈతకోటలో శ్రీ విష్ణు దంత వైద్య కళాశాల ఆధ్వర్యంలో నూతనంగా ప్రారంభించిన 50వ డెంటల్ క్లినిక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న చైర్మన్ కె.వి కృష్ణంరాజు సోషల్ యాక్టివిస్ట్ సలాది ఉదయభాస్కరరావుకు జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా శ్రీ విష్ణు విద్యా సంస్థలు చైర్మన్ కె.వి కృష్ణంరాజు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు నాణ్యమైన దంత వైద్య సేవలు అందించేందుకు విష్ణు దంత వైద్య కళాశాల ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో డెంటల్ క్లినిక్‌లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. తాము చేస్తున్న ఈ కార్యక్రమానికి సామాజిక కార్యకర్తలు ముందుకు వచ్చి సహకరించడం ఆనందకరమని పెరవలి మండలంలో పేదలకు దంత వైద్య సేవలు అందించటంలో తమకు సహాయ పడుతున్న సోషల్ ఆక్టివిస్ట్ సలాది ఉదయభాస్కరరావును ఘనంగా సన్మానించడం జరిగింది. తనకు జరిగిన ఈ సన్మానానికి పెరవలి మండలం ముక్కామల గ్రామానికి చెందిన సోషల్ యాక్టివిస్ట్ సలాది ఉదయభాస్కరరావు కృతజ్ఞతలు తెలియజేస్తూ గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన దంత వైద్య ఆరోగ్య సేవలు అందుబాటులోకి తేవాలని శ్రీ విష్ణు విద్యాసంస్థల చైర్మన్ కె.వి.విష్ణు రాజు వారి సిబ్బంది చేస్తున్న కృషికి తాను ఉడతా భక్తిగా గత 15 సంవత్సరాలుగా సహాయపడుతూ ఉన్నానని పెరవలి మండలంలో విష్ణు డెంటల్ క్లినిక్ ప్రారంభానికి సహకరించాననే ఉద్దేశంతో తనను చైర్మన్ శ్రీ విష్ణు రాజు ఘనంగా సన్మానించారని అన్నారు. ప్రజల ఆరోగ్యం కోసం సేవ చేయడం తన బాధ్యతగా భావిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ విష్ణు విద్యా సంస్థల ప్రతినిధులు, వైద్యులు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# పరిశ్రమలపై రాజకీయ వివక్ష వద్దు

**– శాసన మండలిలో ప్రశ్నించిన ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్**



**పెరవలి, మేజర్ న్యూస్ :** పరిశ్రమలకు పూర్తి సహకారం అందిస్తామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ ఆచరణలో మాత్రం వివక్ష చూపుతోందని శాసన మండలిలో ఎమ్మెల్సీ వంక రవీంద్రనాథ్ తీవ్రంగా విమర్శించారు. మార్చి 6 వ తేదీ శుక్రవారం శాసన మండలి చివరి రోజు జరిగిన చర్చలో పరిశ్రమలకు కేటాయించే ప్రోత్సాహకాలు, రాయితీల అంశాన్ని ప్రస్తావిస్తూ ఆయన మాట్లాడారు.నైపుణ్యం లేని కార్మికులకు కూడా ఉపాధి అవకాశాలు కల్పించే ముఖ్యమైన రంగం కాటన్ స్పిన్నింగ్ పరిశ్రమ అని, అలాంటి పరిశ్రమలను ప్రోత్సహించే విషయంలో ఎటువంటి రాజకీయ వివక్ష చూపకూడదని ఆయన స్పష్టం చేశారు. వైఎస్సార్సీపీకి సంబంధించిన సంస్థలకు ప్రోత్సాహక రాయితీలు నిలిపివేయడం మంచి పారిశ్రామిక విధానం కాదని, దీని వల్ల నూతన పారిశ్రామిక వేత్తలు ప్రభుత్వ హామీలపై నమ్మకం కోల్పోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. తూర్పుగోదావరి జిల్లాలో ఉన్న రవళి స్పిన్నర్స్, ఎస్‌వీఆర్ స్పిన్నింగ్ మిల్లులకు చట్టబద్ధంగా విడుదల కావాల్సిన ప్రోత్సాహక నిధులు ఇప్పటివరకు ఎందుకు ఇవ్వలేదని ప్రభుత్వం ను ప్రశ్నించారు. గ్రామీణ ప్రాంతాల్లో వేలాది మంది మహిళలకు ఉపాధి కల్పిస్తున్న ఈ సంస్థలకు రావలసిన నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో అన్ని పరిశ్రమలను సమానంగా చూడాలని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పరిశ్రమల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని వంక రవీంద్రనాథ్ అన్నారు.

# మహిళల రక్షణకు పటిష్టమైన చట్టాలు తీసుకురావాలి

**– ఏపీఆర్‌సిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు**




**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** మహిళల రక్షణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టాలను అమలు చేయాలని రైతు కూలీ సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు డిమాండ్ చేశారు. స్త్రీలపై జరుగుతున్న అన్ని రకాలు హింసలకు వ్యతిరేకంగా మహిళలు ఐక్యంగా పోరాడాలని పిఓడబ్ల్యూ స్త్రీ విముక్తి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం జగ్గంపేట ట్రావెల్స్ బంగ్లా నుంచి మెయిన్ రోడ్డు మీదుగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం షాదీఖాన వద్ద సమావేశం నిర్వహించారు. ఈ సభకు పి ఓ డబ్ల్యు స్త్రీ విముక్తి జిల్లా నాయకురాలు రెడ్డి దుర్గాదేవి అధ్యక్షత వహించగా,ముఖ్య వక్తలుగా పి ఓ డబ్ల్యు స్త్రీ విముక్తి జిల్లా కన్వీనర్ డొక్కులూరి సంగీత, ఆంధ్రప్రదేశ్ రైతు కూలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరాంజనేయులు పాల్గొని ప్రసంగించారు. ఆనాడు అమెరికా, యూరప్ దేశాలలో మహిళలు 14 నుండి 18 గంటల వెట్టి చాకిరి, అణిచివేత, వివక్షతకు వ్యతిరేకంగా, పని ప్రదేశంలో భద్రత, మెరుగైన జీతం కోసం ప్రాణ చాగాలతో విరోచిత పోరాటం చేసి, ఎనిమిది గంటల పని దినంతో పాటు అనేక హక్కులను సాధించారన్నారు. ఆనాటి నుంచి మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. నేడు పాలకవర్గ పార్టీలు పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను కాల రాస్తున్నారని విమర్శించారు. పోరాటాల పలితంగా మహిళలు అన్ని రంగాల్లో ఎదుగుతున్న క్రమంలో కేంద్రంలో నరేంద్ర మోదీ మనువాద భావ జాలాన్ని తెచ్చి, మహిళలను విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలకు దూరం చేసి వంటింటికే పరిమితం చేసే విధంగా కుట్రలో జరుగుతున్నాయని ఆరోపించారు. కార్మిక హక్కులను కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చారన్నారు. మోడీ నిర్ణయాలకు అనుకూలంగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం 10 గంటల పని దినం పెంపు, మహిళలకు నైట్ షిఫ్ట్ లు వంటి శ్రామిక మహిళా వ్యతిరేక విధానాలను తీసుకొస్తున్నారని విమర్శించారు. గ్రామీణ ప్రాంతాలలో మహిళలకు ఉపాధి కల్పించే గ్రామీణ ఉపాధి పథకాన్ని పేరు మార్చి ఆ చట్టం నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు. మహిళలు తమ హక్కులు పరిరక్షణపై ఐక్యంగా మనువాద శక్తులకు వ్యతిరేకంగా, వేలపై జరుగుతున్న అన్ని రకాల హింసలకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రగతిశీల మహిళా సంఘం ( స్త్రీ విముక్తి) జిల్లా కన్వీనర్ డొక్కులూరి సంగీత మాట్లాడుతూ మద్యం నియంత్రిస్తామని హామీ ఇచ్చి ,అధికారంలోకి వస్తున్న పాలక పార్టీలు ఆ మద్యాన్నే ప్రభుత్వానికి ప్రధాన వనరుగా మార్చేసారన్నారు. డ్రగ్స్, గంజాయ్ వంటి మాదకద్రవ్యాలు నియంత్రించడంలో పాలకవర్గాలు విఫలమవుతున్నారన్నారు. రోజు రోజుకు యువత మాదకద్రవ్యాలకి బానిసలై తమ జీవితాలను పాడు చేసుకుంటున్నారన్నారు. నేరాలు పెరిగిపోతున్నాయన్నారు. పసిపిల్లలు మొదలుకొని వృద్ధులు ,వికలాంగుల పై సైతం పెరిగిన హత్యలు, అత్యాచారాలకు వ్యతిరేకంగా, సమాన పనికి సమాన వేతనంకై, పితృ స్వామిక భావజాలానికి వ్యతిరేకంగా, స్త్రీ పురుష సమానత్వానికై మహిళలు అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినం స్ఫూర్తితో పోరాడాలని పిలుపునిచ్చారు.

## మహిళలు చట్టాలపై అవగాహన కల్పించుకోవాలి



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** ప్రతి మహిళలు చట్టాలపై అవగాహన కల్పించుకోవాలని పెద్దాపురం డి.ఎస్.పి కె.వి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వార్షికోత్సవంలో భాగంగా జగ్గంపేట ప్రాజెక్ట్ ఐసిడిఎస్ అంగన్వాడి వర్కర్స్‌కు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సు జగ్గంపేట సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు, బాలికల రక్షణ, భద్రతా ,హక్కులు న్యాయ సంబంధించిన వివిధ చట్టాలపై అవగాహన కలిగి ఉండా లన్నారు. లైంగిక నేరాలు, ఈవ్ టీజింగ్, వేధించడం, గృహ హింస, ఆన్‌లైన్ దుర్వినియోగం,సైబర్ వేధింపుల నివారణ తదితర అంశాలపై ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు దూసుకు పోతున్నారని, బాల్య వివాహాలు వద్దు బాలికలను బాగా చదివించాలనే అంశాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట ఎస్సై రఘునందనరావు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు సునీత. నాగ పార్వతి, షేక్ కరీం మున్నిసా, అంగన్వాడీ టీచర్స్, జగ్గంపేట సర్కిల్ పరిధిలోని మహిళా పోలీసులు పాల్గొన్నారు

## రామవరంలో ఘనంగా సీతారాముల విగ్రహ ప్రతిష్ట



**జగ్గంపేట,మేజర్‌న్యూస్:** జగ్గంపేట మండలం రామవరం గ్రామంలో రామాలయం పునర్నిర్మాణాన్ని పురస్కరించుకొని సీతారామ లక్ష్మణ ఆంజనేయ విగ్రహా ప్రతిష్ట కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక పూజలు హోమాలు ఆలయ కమిటీ చేపట్టారు. కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ వైఎస్‌ఆర్సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ తోట నరసింహం ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భారీ ఎతున అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొని స్వామివారి దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జీను మణిబాబు ఎస్వీఎస్ అప్పలరాజు వైఎస్‌ఆర్సిపి నాయకులు రావుల గణేష్ కరుటూరి వీర్రా , భూమాడి గణపతి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులు వేగవంతంపై దృష్టి సారించాలి

**– ఎంపీడీవో**



**అడ్డతీగల, మేజర్ న్యూస్ :** అడ్డతీగల మండలంలో జరుగుతున్న భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గర్ అండ్ మిషన్ గ్రామీణ్ పథకంలో భాగంగా జరుగుతున్న పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ కూలీల హాజరు శాతాన్ని పెంచుతూ వేగవంతం చేయాలని అడ్డతీగల ఎంపీడీవో కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక ఉపాధి హామీ కార్యాలయంలో సిబ్బందితో సమావేశంలో మాట్లాడుతూ పని దినాలను 100 నుండి 150 రోజులకు పెంచే విధంగా కుటుంబాలను సమాయత్తం చేయాలని సూచించారు. అలాగే ప్రతి ఒక్కరు ఆన్లైన్ ద్వారా ముఖ హాజరు విధిగా నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఏపీవో చిరంజీవి రావు పాల్గొన్నారు.

# సురక్షిత మాతృత్వం, పిఎంఎంవివైపై అవగాహన



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సిహెచ్ లక్ష్మి ఆదేశాల మేరకు పిఠాపురం ఐసిడిఎస్ సిడిపిఓ సిహెచ్ ఎస్కే దుర్గాదేవి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల సందర్భంగా పిఠాపురం (మంగయ్యమ్మరావుపేట) ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు శుక్రవారం సురక్షిత మాతృత్వం, ప్రధానమంత్రి మాతృ వందన యోజన పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి. దుర్గారాణి పాల్గొని మాట్లాడుతూ... అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈనెల 2 నుండి 20వ తేదీ వరకు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆ కార్యక్రమాలలో భాగంగా సురక్షిత మాతృత్వం మరియు ప్రధాన మంత్రి మాతృ వందన యోజన పథకం అవగాహన కల్పించడం ఈ నాటి ముఖ్య ఉద్దేశమని అన్నారు. డాక్టర్ వినయ్ కుమార్ మాట్లాడుతూ... సురక్షిత మాతృత్వం అంటే గర్భధారణ నుండి ప్రసవం వరకు మరియు ప్రసవానంతరం తల్లి ఆరోగ్యాన్ని సురక్షితంగా ఉంచడం. తల్లి మరియు శిశువు మరణాలను తగ్గించడం ప్రధాన లక్ష్యం అని అన్నారు. గర్భిణి సమయంలో కనీసం 4 సార్లు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, పోషకాహారం తీసుకోవాలని, వైద్యుల సూచనల మేరకు అన్ని ఆరోగ్య సూత్రాలు పాటించాలని కోరారు. హెల్త్ సూపర్వైజర్ విజయ కుమారి మాట్లాడుతూ... ప్రధాన్ మంత్రి మాతృ వందన యోజన అనేది గర్భిణీ స్త్రీలు మరియు బాలింతల ఆరోగ్యం మెరుగుపరచడానికి భారత ప్రభుత్వం అమలు చేస్తున్న పథకం అని, ఈ పథకం ద్వారా మొదటి గర్భధారణకు ఆర్థిక సహాయం అందిస్తారని, అంగన్వాడీ కేంద్రంలో నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు బి.ప్రభావతి, కె.సత్యనారాయణమ్మ ప్యానెల్ అడ్వకేట్లు, పి.హెచ్.సీ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, గర్భిణీలు, బాలింతలు, కౌమార బాలికలు మరియు అంగన్వాడి కార్యకర్తలు పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# గ్రామ సర్వేయర్ల నిరసన

ఈస్ట్ గోదావరి జిల్లాలో పనిచేస్తున్న గ్రామ సర్వేయర్లు తమ ావతీజఉఅషవ మీఫ్వతీంకు సంబంధించిన ముఖ్యమైన సమస్యలపై నిరసన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ాతీశీఎశీఱశీఅ జష్ణుఅఅవశ్రీ ఖీఱఇఅఅస్త్ర , దీఱంఱషె ాఖుఎ ఖీఱఇఅఅస్త్ర అంశాలపై ప్రభుత్వం త్వరితగతిన స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. గ్రామ స్థాయిలో భూ సర్వేలు నిర్వహించడం, భూ రికార్డులను నిర్వహించడం, ప్రజలకు భూసంబంధిత సేవలు అందించడం వంటి కీలక బాధ్యతలను గ్రామ సర్వేయర్లు నిర్వర్తిస్తున్నప్పటికీ, ఇప్పటివరకు వారికి సరైన ప్రమోషన్ ఛానల్ ఏర్పాటు కాలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే బేసిక్ పే ఫిక్సేషన్ విషయంలో కూడా స్పష్టత లేకపోవడంతో వారి ఉద్యోగ భద్రత మరియు భవిష్యత్తు పురోగతి విషయంలో అనిశ్చితి నెలకొంది. అందువల్ల ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రామ సర్వేయర్లకు స్పష్టమైన ప్రమోషన్ ఛానల్ ఏర్పాటు చేయాలని, బేసిక్ పేను న్యాయంగా ఫిక్స్ చేసి అమలు చేయాలని,

వారి సర్వీస్ మ్యాటర్స్‌ను త్వరితగతిన పరిష్కరించాలని ఈస్ట్ గోదావరి జిల్లా గ్రామ సర్వేయర్లు నిరసన ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. వారి మాటల్లో – "మేము మా విధులను నిబద్ధతతో నిర్వర్తిస్తున్నాం... కానీ మా హక్కులు మాత్రం అందడం లేదు. వెంటనే ప్రమోషన్ ఛానల్ మరియు బేసిక్ పే ఫిక్సేషన్ అమలు చేయాలి." అన్నారు.



# వీరపాండ్య కట్టబొమ్మన పాత్రలో పరకాయ ప్రవేశం చేసిన మంత్రి కందుల దుర్గేష్

**– సాంస్కృతిక కార్యక్రమంలో అదరగొట్టిన పర్యాటక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి దుర్గేష్**

**– ముఖ్యమంత్రి,సహచర ప్రజాప్రతినిధుల ప్రశంసల జల్లు**

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ నిరంకుశత్వాన్ని ఎదిరించి, భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రలో విప్లవ జ్యోతిగా వెలిగిన వీరపాండ్య కట్టబొమ్మన పాత్రలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి వర్యులు కందుల దుర్గేష్ అద్భుత నటనతో అలరించారు. అసెంబ్లీ సమావేశాలు నిరవధిక వాయిదా పడిన అనంతరం, శుక్రవారం సాయంత్రం విజయవాడ పట్టణం పటమటలోని ఆంత్రలాక్స్ హాల్‌లో ప్రజాప్రతినిధుల కోసం ఆంధ్రప్రదేశ్ "శాసన వ్యవస్థ" ఆధ్వర్యంలో నిర్వహించిన "ఆటవిడుపు"ఎమ్మెల్యే – ఎమ్మెల్సీ క్రీడా సాంస్కృతిక ఉత్సవాలు – 2026 కార్యక్రమంలో మంత్రి దుర్గేష్ తనదైన శైలిలో ఈ ప్రదర్శన ఇచ్చారు.కట్టబొమ్మన విశిష్ట ఆహార్యం, గంభీరమైన వాచకం, రాజసంతో మంత్రి దుర్గేష్ ఆ పాత్రలో జీవించేశారు. ఆయన వేదికపైకి రాగానే సభలో చప్పట్ల వర్షం కురిసింది.ఈ ప్రదర్శనను వీక్షించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు మరియు సహచర మంత్రులు, ప్రజాప్రతినిధులు మంత్రి దుర్గేష్ నటనను వేనోళ్ల కొనియాడారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. "దేశభక్తికి నిలువెత్తు రూపం వీరపాండ్య కట్టబొమ్మన అని, పాంచాలకురిచ్చి యుద్ధంలో ఆయన చూపిన సాహసం చిరస్మరణీయమని" కొనియాడారు. అటువంటి మహనీయుడి పాత్రను



పోషించే అవకాశం రావడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.మంత్రి కందుల దుర్గేష్ నటనా శైలి, సంభాషణల చాతుర్యం, పుణ్యభూమి నాదేశం నమోనమామి పాటలో ప్రభుత్వ చీఫ్ జీవి ఆంజనేయులు, మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎమ్మెల్యేలు వర్ల కుమార్ రాజా, సునీల్ కుమార్ తదితర సహచర ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రదర్శించిన తీరు సభికులను మంత్రముగ్ధులను చేసింది.

## ఆదిత్య డిగ్రీ కళాశాలలో జాతీయ దంత వైద్యుల దినోత్సవం డాక్టర్ అడ్డాల సేవలు ఆదర్శనీయం

**– అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు**




**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో జాతీయ దంత వైద్యుల దినోత్సవం నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు.

ఆదిత్య డిగ్రీ కళాశాలలో జాతీయ దంత వైద్యుల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ సత్య సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ దంత వైద్య నిపుణులు డాక్టర్ అడ్డాల సత్యనారాయణ నోటి పరిశుభ్రత కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు వివరించారు. తదుపరి అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు మాట్లాడుతూ డాక్టర్ అడ్డాల సత్యనారాయణ గత మూడు దశాబ్దాలుగా ఆయన స్థాపించిన శ్రీ సత్య దంత వైద్యశాలలో అత్యుత్తమ వైద్య సేవలు అందిస్తునే, కాకినాడ మరియు పరిసర గ్రామ ప్రాంతాల్లో ఎన్నో వైద్య శిబిరాలు నిర్వహించి ఎంతో మంది కి దంత వైద్య సంరక్షణ పట్ల అవగాహన కల్పిస్తున్నారు.

ఆయన దంత వైద్య ప్రతిభ మరియు సామాజిక సేవలకు గాను మన రాష్ట్ర ప్రభుత్వంచే రెండు సార్లు ఉత్తమ దంత వైద్యునిగా ప్రశంస పత్రాలు, అలాగే జాతీయ స్థాయిలో ఇండియన్ డెంటల్ అసోసియేషన్ జాతీయ సమావేశాలలో నాలుగు సార్లు ఉత్తమ పురస్కారాలు అందుకున్నారు. ఆదిత్య కళాశాల విద్యార్థులకే కాకుండా కళాశాల ఎన్ఎస్ఎస్ ద్వారా ప్రత్యక్ష శిబిరాలు ఏర్పాటు చేసినప్పుడు దత్తత గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాల ద్వారా గ్రామ ప్రజలకు రెండు దశాబ్దాలకు పైగా పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారని అన్నారు. తన వృత్తి తో పాటు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న డాక్టర్ అడ్డాల సేవలు ఆదర్శనీయమని డాక్టర్ నాయుడు తెలిపారు.

ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ బృందాన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న డాక్టర్ అడ్డాలను ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, , ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు టి తేజేశ్వరరావు, డి అశ్విని మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ఏలేరు కాలువలోకి దూసుకెళ్లిన మోటర్ బైక్

**– ఒకరు గల్లంతు, మరొకరి పరిస్థితి విషమం**



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** పట్టణ శివారు రాయవరం వంతెన వద్ద మోటార్ సైకిల్ ఏలేరు కాలువలోకి తీసుకెళ్లిన సంఘటన శుక్రవారం సాయంత్రం చోటు చేసుకుంది. ఈ మేరకు స్థానికులు పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం చెందిన గిడుతూరి లోవరాజు, పంగర్తి విజయ్ కుమార్‌లు క్వారీ పనులు చూసుకుని మోటార్ సైకిల్ పై తిరిగి వస్తుండగా ఎదురుగా వాహనం రావడంతో అదుపుతప్పి ఏలేరు ఎడమ కాలవలోకి దూసుకుపోయారు. ఈ ప్రమాదంలో గిడుతూరి లోవరాజు (40) గల్లంతు కాగా స్థానికులు పంగర్తి విజయ్ కుమార్ రక్షించి ఒడ్డుకు తీసుకొచ్చారు. విజయ్ కుమార్ తలకు తీవ్రమైన గాయం కావడంతో అపస్మారక స్థితిలో ఏలేశ్వరం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. పోలీసులు గజతగాళ్ల సహాయంతో రాత్రి వరకు గాలించిన లోవరాజు ఆచూకీ తెలియ రాలేదు. ఈ మేరకు ఎస్సై ఎన్ రామలింగేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో జాతీయ దంత వైద్యుల దినోత్సవం

**- డాక్టర్ అద్దాల సేవలు ఆదర్శనీయం**
**- అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి.ఈ.వి.ఎల్. నాయుడు**




**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆదిత్య డిగ్రీ కళాశాలలో జాతీయ దంత వైద్యుల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ సత్య సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ దంత వైద్య నిపుణులు డాక్టర్ అద్దాల సత్యనారాయణ నోటి పరిశుభ్రత కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు వివరించారు.

తదుపరి అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు మాట్లాడుతూ డాక్టర్ అద్దాల సత్యనారాయణ గత మూడు దశాబ్దాలుగా ఆయన స్థాపించిన శ్రీ సత్య దంత వైద్యశాలలో అత్యుత్తమ వైద్య సేవలు అందిస్తునే, కాకినాడ మరియు పరిసర గ్రామ ప్రాంతాల్లో ఎన్నో వైద్య శిబిరాలు నిర్వహించి ఎంతో మందికి దంత వైద్య సంరక్షణ పట్ల అవగాహన కల్పిస్తున్నారు. ఆయన దంత వైద్య ప్రతిభ మరియు సామాజిక సేవలకుగాను మన రాష్ట్ర ప్రభుత్వంచే రెండు సార్లు ఉత్తమ దంత వైద్యునిగా ప్రశంస పత్రాలు, అలాగే జాతీయ స్థాయిలో ఇండియన్ డెంటల్ అసోసియేషన్ జాతీయ సమావేశాలలో నాలుగు సార్లు ఉత్తమ పురస్కారాలు అందుకున్నారన్నారు.

ఆదిత్య కళాశాల విద్యార్థులకే కాకుండా కళాశాల ఎన్.ఎస్.ఎస్. ద్వారా ప్రత్యక్ష శిబిరాలు ఏర్పాటు చేసినప్పుడు దత్తత గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాల ద్వారా గ్రామ ప్రజలకు రెండు దశాబ్దాలకు పైగా పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారని అన్నారు. తన వృత్తితోపాటు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న డాక్టర్ అద్దాల సేవలు ఆదర్శనీయమని డాక్టర్ నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్.ఎస్.ఎస్. బృందాన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న డాక్టర్ అద్దాలను ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం అధికారులు టి.తేజేశ్వరరావు, డి.అశ్విని మరియు ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు పాల్గొన్నారు.

## మరిడమ్మ అమ్మవార్కి బంగారు, వెండి పుష్పాలతో పుష్పార్చన



పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ ఆధ్వర్యంలో వేదపండితులు మరిడమ్మ అమ్మవారిని బంగారు పుష్పాలు, వెండి పుష్పాలతో ఆసాదులు, వేదపారాయణదారులు, పూజ, అర్చన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పులిహోర ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది వెంకటరమణ, క్రాంతివీర్, గౌరి, వరహాలు, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు

**- జిల్లా ఎస్పీ రాహుల్ మీనా**




**కొత్తపేట, మేజర్ న్యూస్ :** బాణసంచా తయారీ,విక్రయ కేంద్రాల వద్ద నిర్వాహకులు నిబంధనలు పాటించక పోతే సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా హెచ్చరించారు. ఇటీవలే కాలంలో కాకినాడ జిల్లా వేట్లపాలెం వద్ద బాణసంచా తయారీ కేంద్రంలో జరిగిన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. ఈ నేపథ్యంలో రావులపాలెం రూరల్ సి.ఐ విద్యా సాగర్, కొత్తపేట ఎస్.ఐ జి.సురేంద్రతో కలిసి జిల్లా ఎస్పీ రాహుల్ మీనా బాణసంచా తయారీ,విక్రయ కేంద్రాలను శుక్రవారం ఆకస్మిక తనిఖీలు చేశారు. నిర్వాహకుల వద్ద అనుమతి పత్రాలను, లైసెన్సుల వంటి పలు దస్త్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రమాదం సంభవించినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, రక్షణ చర్యలపై అరా తీశారు. జనసాంద్రత ఉన్న ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా నిల్వ చేయకూడదని, విద్యుత్ వైరింగ్ విషయంలో అత్యంత జాగ్రత్తగా ఉండాలని యాజమాన్యాలకు మరియు కార్మికులకు ఎస్పీ దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు నష్టం కలిగించేలా నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి తయారీ కేంద్రం మరియు దుకాణం నిర్దేశించిన భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. ఇకపై సంబంధిత శాఖల అధికారులతో పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు.

# కార్యకర్త ఇంట పెళ్లి సందడి

**- నూతన వధూవరులను ఆశీర్వదించిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి**



**జగ్గంపేట,మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలకే కాకుండా, పార్టీ కోసం నిరంతరం శ్రమించే కార్యాలయ సిబ్బందికి కూడా అండగా ఉంటుందని రాష్ట్ర మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి చాటిచెప్పారు. జగ్గంపేటలో జరిగిన పార్టీ కార్యాలయ ఉద్యోగి సురేష్ వివాహ వేడుకకు ఆయన హాజరై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

**ఆత్మీయ పలకరింపు.. అభినందనల జల్లు**

శుక్రవారం జగ్గంపేటలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో సురేష్ వివాహం వైభవంగా జరిగింది.ఈ వేడుకకు విచ్చేసిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి,నూతన వధూవరులకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సామాన్య కార్యకర్తలను,సిబ్బందిని కలుపుకుని పోయే పార్టీ సంప్రదాయంలో భాగంగా తాము ఈ వేడుకకు హాజరైనట్లు నేతలు పేర్కొన్నారు.

**తరలివచ్చిన ప్రజాప్రతినిధులు..** ఈ వివాహ వేడుకలో మంత్రితో పాటు పలువురు కీలక నేతలు పాల్గొని సందడి చేశారు:

**-నంద్యాల జిల్లా నుండి:** ఎమ్మెల్యేలు బుడ్డా రాజశేఖర్ రెడ్డి, గిత్త జయసూర్య ప్రత్యేకంగా విచ్చేసి వధూవరులను ఆశీర్వదించారు.

**-స్థానిక నేతలు:** కాకినాడ జిల్లా టీడీపీ అధ్యక్షులు జ్యోతుల నవీన్, జగ్గంపేట నియోజకవర్గ ముఖ్య నేతలు, భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

**కార్యకర్తలకు భరోసా..**

పార్టీ యంత్రాంగంలో కీలక పాత్ర పోషించే సిబ్బంది వ్యక్తిగత వేడుకల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొనడం పట్ల స్థానిక టీడీపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఇది కార్యకర్తలలో కొత్త ఉత్సాహాన్ని నింపుతుందని వారు పేర్కొన్నారు. విందు అనంతరం మంత్రి ఇతర నాయకులతో కలిసి కొద్దిసేపు స్థానిక రాజకీయ అంశాలపై ముచ్చటించారు.

## సింగారమ్మ అమ్మవారిని దర్శించుకున్న తుమ్మలపల్లి



జగ్గంపేట, మేజర్ న్యూస్ : జగ్గంపేట మండలం మల్లిశాల గ్రామ సింగారమ్మ చింతలో కొలువై ఉన్న అమ్మవారిని జనసేన నియోజవర్గ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం సింగారమ్మ అమ్మవారి జాతర మహోత్సవములు అంగరంగ వైభవంగా జరిగింది. అనంతరం ఆలయ కమిటీ రమేష్‌ను ఘనంగా సత్కరించి అమ్మవారి చిత్రపటాలను బహుకరించారు. అమ్మవారిని వేలాదిమంది దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముంద్రు ఎర్రబాబు,మాదారపు వీరబాబు, పాలెం బాబీ, కొలమూరి భద్ర, కొలమూరు బుజ్జి, పండు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్.ఎం.ఎం.ఎస్. పరీక్షల్లో బాలికోన్నత పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**- ఒకే స్కూల్ నుండి ఆరుగురు విద్యార్థులు ఎంపిక**



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్షిప్ ఎన్.ఎం.ఎం.ఎస్. - 2026 సంవత్సరానికి జరిగిన పరీక్షల్లో రావులపాలెం బాలికోన్నత పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. ఈ పరీక్షల్లో పాల్గొన్న విద్యార్థుల్లో బి.దుర్గా లహరి, బి.ఎస్.ఎస్. తేజస్విని, పి.చైతన్య సత్య, వి.షేబా, కె.శృతి, వై. నిషిత అను విద్యార్థినులు తమ సత్తా చాటడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్ఞానేశ్వరి, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ కే.సోమేశ్వరరావు, మండల విద్యాశాఖ అధికారులు శ్రీనివాస్ రాజు, నాగ కుమార్, విద్యార్థులు అభినందించారు. అంతేగాకుండగా వీరికి తర్ఫీదునిచ్చిన అబ్బిరెడ్డి అరుణశ్రీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు కార్పొరేట్ విద్యకు మించి తమ ప్రతిభతో ఏ పోటీ పరీక్షల్లో కూడా తీసుకుపోకుండగా తమ ప్రతిభను సత్తాను చాటడం పట్ల ప్రభుత్వ పాఠశాలలో పనితీరు ఏ విధంగా ఉందో ప్రజలు గ్రహించాలని, ఈ విధమైన శిక్షణ బోధన ప్రభుత్వ పాఠశాలలో మాత్రమే జరుగుతుందని వారు పేర్కొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాలకు ప్రహరీ నిర్మాణం ఎప్పుడు?

**- పట్టించుకోని అధికారులు**
**- ఇప్పుడు పడుతున్న వైద్య సిబ్బంది, రోగులు**



**ఎటపాక, మేజర్ న్యూస్ :** పోలవరం జిల్లా ఎటపాక మండలం లక్ష్మి పురం గ్రామంలో నూతనంగా ప్రభుత్వ వైద్యశాలను నిర్మించడం జరిగింది. అందులో భాగంగా ఆ చుట్టూ వున్నా ప్రహరీని కొంత తొలగించడం జరిగింది. ఆ ప్రహరీ తొలగించి గేటు ఏర్పాటు చేయవలసిన గుత్తేదారుడు గేటు ఏర్పాటు చెయ్యకుండా వదిలేసాడు. ఆ వైద్యశాల నిర్మించి సుమారు మూడు సంవత్సరాలు అవుతుంది. ప్రహరీ లేక పశువులు ఆ వైద్యశాల ఆవరణలోకి వచ్చి ఆ వైద్యశాల ఆవరణాన్ని పాడు చేస్తున్నాయి. ఆ వైద్యశాలకు సరైన రహదారి లేక అంబులెన్సు కూడా వెళ్లలేని పరిస్థితి. ఇట్టి విషయాన్ని గ్రామస్తులు, వైద్య సిబ్బంది పలు మార్లు ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం ఉండడం లేదని, ఇకనైనా అధికారులు స్పందించి ఆ వైద్యశాలకు ప్రహరీ నిర్మించి, గేటు ఏర్పాటు చెయ్యాలి అని గ్రామస్తులు, వైద్య సిబ్బంది కోరుకుంటున్నారు.